# ★ సత్యాగ్రహ వార్తలు ★

ఒక పార్లమెంటు సభ్యునికి వ్రాసినలేఖలో గాంధిగారిట్లన్నారు. ఇది వ్యక్తిగతమైన సత్యాగ్రహంగానే వుంటుందిగాని, జనసామాన్యంఅంతా పాల్గొనటానికి వీలుగా వుండదు. నేను విధించిన షరతులను సత్యాగ్రహులు పాటించితీరవలెను. నా స్వాతంత్ర్యమనే సమస్యపైన ఉద్యమం ప్రారంభమైంది. ఎట్లా ప్రారంభమైనా ఇండియా స్వాతంత్రమే అన్నిటికీ మూలం, అదే ప్రధానసమస్య.

## స్వాతంత్ర్య శపధం

జనవరి 26 వ తేదీ 'ఇండియా స్వాతంత్ర్య దినము'న సత్యాగ్రహంలేదు. ప్రభాత భేరీలు, జండావందనము; పతాకనెగుర వేయుట, నిర్మాణ కార్యక్రమం – అహింస – అస్పృశ్యతా నివారణ – స్వాతంత్ర్యసాధన ముఖ్యాంశములుగల స్వాతంత్ర శపధమును పూనుట – యిది గాంధీజీ నిర్ణయించిన కార్యక్రమం.

## నెల్లూరు జిల్లాలో

శ్రీ తన్నీరు రమణయ్యగారు గూడూరులో తే 10-1-41 దీన ఉదయం 8 గంటలకు సత్యాగ్రహం చేశారు. చావడినుండి బయల్దేరి షుమారు 5 వేలమంది జనం రమణయ్యగారితో సహా మాలవాడలోని రాములవారిమందిరంలోని సభకు జయజయధ్వానములతో వచ్చిరి. శ్రీయుతులు ఇంటె క్రిష్టరావు, ఏనుగ వెంకటనరసారెడ్డి, బొమ్మా శేషురెడ్డి, ఇస్కా రామయ్యగార్లు మాట్లాడిన పిదప, శ్రీ రమణయ్యగారు యుద్ధవ్యతిరేక నినాదములను పల్కినారు. గూడూరు S. I. అరెస్టు చేసి నెల్లూరు డిస్ట్రిక్ట కలెక్టరుకోర్టులో హాజరుపరచి సబ్ జైలుకు రిమాండు చేయించినారు. తే 11 దీ ఉదయం క్యాంపు ములుమూడిలో డిస్ట్రిక్టు కలెక్టరు శ్రీ జోసెఫ్ రెడ్డిగారిచే విచారణకై 3 నెలల కఠిన శిక్ష, 50 రూపాయలు జరిమానా (సి క్లాసు) (డిఫాల్టయితే 4 వారాలు) విధింపబడినది.

శ్రీ ఇస్కా రామయ్య నాయుడు (గూడూరు టవుక్ కాంగ్రెసు కమిటీ వైస్ ప్రెసిడెంట్) గారు తే 10-1-41 దీన సైదాపురంలో గ్రామ చావడివద్ద సత్యాగ్రహం చేశారు. వూరంతా కాగితాల తోరణములతో అలంకరించబడినది. శ్రీయుతులు బొమ్మా శేషురెడ్డి, గుర్రేటి వీరసుబ్రహ్మణ్యంగార్లు వచ్చియుండిరి. చుట్టు ప్రక్కల గ్రామాలనుండి వందలకొలది జనంవచ్చి గుమిగూడినారు. మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ శేషురెడ్డిగారు కాంగ్రెసు ఆశయములను గురించి ఉపన్యసించారు తర్వాత శ్రీ ఇస్కా రామయ్యగారు యుద్ధవ్యతిరేకమైన నినాదాలను ముచ్చటగా మూడు వాక్యాల్లో అందరికీ తెలియ చెప్పినారు. ఇంతలో సైదాపురం సబిన్స్పెక్టరుగారువచ్చి అరెస్టు చేసినారు. రామయ్యనాయుడుగారు పుష్పమాలాలంకృతులై గావింపబడిరి. అక్కడనుంచి అదినమే నెల్లూరు రూరల్ స్టేషన్‌కు తీసుకురాబడి, మరునటి రోజున ములుమూడి క్యాంపులో డిస్ట్రిక్ట్ కలెక్టర్ జోసెఫ్ రెడ్డిగారిచే విచారించబడి సి. క్లాసు, 3 నెలలు కఠినశిక్ష, 100 రూపాయలు జరిమానా (డిఫాల్టైతే 6 వారాలు) విధింపబడినది. నెల్లూరు సబ్ జైలులోనేవుంటారు.

శ్రీ అంచల నరసింహం తే 11-1-41 దిన పొదిలిలో సత్యాగ్రహంచేశారు. షుమారు వెయ్యిమంది జనం గ్రామాలనుంచి వచ్చారు. సి. ఐ. అరెస్టు చేశారు. సాయంత్రం 4 గంటలకు కందుకూర్లో విచారణకై 3 నెలలు కఠినశిక్ష, 50 రూపాయల జరిమానా (సి క్లాసు) విధింపబడినది. తే11-1-41 దీన నెల్లూరు రూరల్ స్టేషనుకు, ఆపిమ్మట సబ్ జైలుకుతీసుకపోబడినారు. అక్కడనేవుంటారు.

శ్రీ వేనాటి వెంకటరెడ్డి (జిల్లాబోర్డు సభ్యులు శ్రీహరికోటకు సంబంధించిన చేరికేటలో తే 11-1-41 దీన ఉదయం 11 గంటలకు సత్యాగ్రహంచేశారు. షుమారు 500 మంది జనంవచ్చారు. వెంకటరెడ్డిగారికి పుష్పమాలలు వైచిరి. సూళూరుపేట యస్. ఐ. అరెస్టుచేశారు. పడవలో తడవరకు తీస్కొనిరాబడి, పిదప సూళూరుపేటకు తీసుకపోబడి అక్కడి పోలీసు స్టేషనులో రాత్రి గడిపించి, 12 వ తేదీ ఉదయం ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరుకు తీసుకవచ్చి, రూరల్ స్టేషనులోవుంచి, 14 వ తేదీ సబ్ జైలుకు రిమాండువి, 15 దీన నెల్లూరు డిస్ట్రిక్ట కలెక్టర్ కోర్టులో విచారణకై సి. క్లాసు 3 నెలలు కఠినశిక్ష. విధింపబడినది.

శ్రీ వంకవోలు వెంకటసుబ్బయ్యగారు రాపూరు తాలూకా చెర్లోపల్లి గ్రామంలో తే 11-1-41 దీన ఒంటిగంటకు సత్యాగ్రహం చేశారు. షుమారు వందమంది సభకు హాజరైనారు. సబిన్స్పెక్టరు అరెస్టు చేశారు. నెల్లూరు రూరల్ స్టేషనుకు తీసుకవచ్చారు. తర్వాత సబ్ జైలు రిమాండు చేశారు. మనిషికినరే పూలమాలవేయనివ్వలేదు పోలీసువారు సత్యాగ్రహియొక్కన ఆబమ్సరుకూడా వేయడానికి వల్లగాదన్నారట నే పోలీసువారు! 15 తేది నెల్లూరు డిస్ట్రిక్ట కలెక్టర్ కోర్టులో విచారణకై 3 నెలలు కఠినశిక్ష. 100 రూ. జుల్మానా కట్టకపోతే 6 వారాలు సి. క్లాసు విధింపబడినది.

## ఇతర జిల్లాలలో

భీమవరంలో సత్యాగ్రహం చేసినందుకు శ్రీ అయ్యగారి సుబ్బరాయుడుగారికి శిక్ష 6 నెలలు వందరూపాయలు జరిమానా. శ్రీ కె. నరసరాజు. యం. సత్యనారాయణరాజు. బి. లక్ష్మీపతిరాజు గార్లకు శిక్ష 6 నెలలు, 50 రూపాయలు జరిమానా. శ్రీ కొలాంత్రపు సత్యనారాయణరావు, (కాకినాడ) గారికి శిక్ష 1 సంవత్సరం శ్రీ కె. సుబ్బరాజు (భీమనపల్లి) శిక్ష 6 నెలలు జరిమానా 200 రూపాయలు. శ్రీ బి. కోటశంకరనారాయణరావు (నర్సారావుపేట) గారికి 6 నెలలు శిక్ష. శ్రీ బి. క్రిష్ణమూర్తి, పెద్దన్న గార్లకు (ప్రొద్దుటూరు) శిక్ష 6 నెలలు. శ్రీ టి. నాగిరెడ్డి (పామర్రు) గారికి 4 నెలలు శిక్ష. 250 రూపాయలు జరిమానా. శ్రీ సి. అమృతరమణయ్య (కైకలూరు) గారికి 4 నెలలు శిక్ష. శ్రీ రామాయణం తిరుపతయ్య (కడపజిల్లా రాజంపేట) గారికి 8 నెలలు శిక్ష. శ్రీ ఎ. బి. నగసారెడ్డి (వంగలూరు, కడపజిల్లా) గారికి 6 నెలలు శిక్ష, వంద రూపాయలు జరిమానా. శ్రీ యస్. కొండయ్యశెట్టి (కడపజిల్లా) 4 నెలలశిక్ష. శ్రీ ఇ. రామిరాజు (రాజోల్, తూ. గోదావరి) గారికి 1 సంవత్సరము శిక్ష, వందరూపాయలు జరిమానా. శ్రీ ముష్పూర్తి వెంకటరత్నం (తూ. గోదావరి) గారికి 6 నెలలు శిక్ష. వెయ్యి రూపాయల జరిమానా. శ్రీ కోసూరి నరసింహరాజు (పోడూరు, ప. గోదావరి) గారికి 3 నెలలు శిక్ష 40 రూపాయలు జరిమానా. శ్రీ అల్లూరి రామరాజు (లంకలకోడేరు) గారికి 4 నెలలు శిక్ష, 50 రూపాయల జరిమానా. శ్రీ దామర్తి సాంబమూర్తి (అజ్జరం) గారికై 3 నెలలు శిక్ష. 50 రూపాయలు జరిమానా. శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (లింగంపల్లి) గారికి 6 నెలలుశిక్ష 5000 రూ. జరిమానా. శ్రీభూపతిరాజు సత్యనారాయణరాజు భోడవరం, విశాఖజిల్లా) 1సం॥ శిక్ష. శ్రీ యస్. నరసింహమూర్తి (అఖిలభారత కిసాన్ సంఘ సభ్యులు) గారికి తే 8-1-41 దీన వర్కిపట్నంలో సత్యాగ్రహం చేసినందుకు 15 మాసాలు కఠినశిక్ష. శ్రీ యాతరమ్యంరాజు విశ్వేశ్వరరావు (ఎలమంచిలి) గార్లకు 1 సం॥ కఠినశిక్ష, నూరురూపాయలు జరిమానా విధింపబడినది.

శ్రీ పుండరీకాక్షాచారిగారు (జ. కై. సం. కార్యదర్శి) 30-1-41 రాజాంలో సత్యాగ్రహంచేస్తారు.





కాళి:- రామక్రిష్ణా! సామాన్యులు నీనవ్యతెల్వ మెరుంగజాలరు. కాన, నీవు "వికటకవి" నామములభించును. నీవు మహాకవీంద్రుడవై, మహారాజ పూజితుడవై, వర్ధిల్లుము —

రానున్న చిత్రం- మాయలఫకీరు (లేక) బాలనాగమ్మ

(విడుదల ఫిబ్రవరిలో)

బుక్కింగుకు: రోహిణీ పిక్చర్సు, ఆళ్వారుపేట, మద్రాసు.



అత్యుత్తమమైన
రంగూన్
వజ్రములకు
నవనాగరిక ఆభరణములకు, రజత
గృహోపకరణములకు
నమ్మకమైన స్థలము
"శేట్. బాబులాల్ జవార్
మల్ అండు కో"
మీ విశ్వాసములకు పాత్రులైన
నగల వర్తకులు.
"జయలక్ష్మి విలాస్"
చిన్న బజారు, BJN నెల్లూరు.

ఎనామల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరము... మెటి ప్లేట్టి-గొల్సు ర... తయారు చేయించు... వివిధ డిజైనుల, వెండి పట్టి గొల్సు రకములకు మొత్త విక్రయదారులు



శ్రీ శాంతా మెటల్ &
రోల్డుగోల్డు నగలు.

మావద్ద వంకీవడ్డాణములు, చేతివంకీలు, గోహార్ లాన్ చైన్ రకాలు, గాజుల రకాలు, కాశి కాయ పూసలు, నాగరములు, రోజాబిళ్లలు, జడకుప్పెలు, చుట్టుకడియములు, గ్లాసుపట్టె కాపులు, ఉంగరములు, కాలరు పిన్నులు, బ్రోచీలు, ఇంకా వివిధములైన నగలు మీరు కోరిన ఫ్యాషనులో వెంటనే తయారుచేసి యివ్వబడును. ఒకతూరి ఆర్డరుయిచ్చి నట్లయితే మీకే తెలియగలదు. కాంతిలో బంగారునకు యే మాత్రం తీసిపోదు. నల్లగా పోనేపోవు. గ్యారంటి యివ్వబడును. పెద్ద నగలు ఆర్డర్ను మీద చేయబడును - వివరములకు-

శ్రీ శాంతా మెటల్ వర్క్సు,
Prop. నాగపట్ల ముసెయ్యాచారి, & సన్స్,
జమ్మలమడుగు - కడపజిల్లా.






ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—



రేడియో హౌస్

(కోమలవిలాస్ యెదుట మిద్దె పైన)
ట్రంకురోడ్డు, నెల్లూరు.

గవర్న్మెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవము గల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును. క్రొత్త రేడియోలు, వాటిసామాన్లు, రేడియం బ్యాటరీలు కూడ సరసముగా దొరుకును.



ప్రతి మోతాదు.
ఇంజక్షనువలె పనిచేయును

# ఎలిగర్ శాంపడల్
జ్ఞ

అన్ని సెగలను గంటలలో పనిచేయును.

రెండు మోతాదులలో సగము గుణము. నాల్గుమోతాదులలో పూర్తి గుణము. ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పత్యం లేదు! పిచ్చికారీ లేదు! గనేరియా ఎంతకఠినమైనదైనను, ఎట్టిమొండిజాతిదైనను, ఎంతపాతదైనను, ఎంత భయంకరమైనదైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలోగలుగు మరుకు మంట నిముషములలో తగ్గును. గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తగా రక్తమును పట్టించి మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము గలిగించును.

ఒక్క మోతాదు గల పెట్టె 1-కి రు 0—13—0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: ఆణీ అండు కో, బెజవాడ.

నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:—సి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.

స్టాకిస్టులు:—డి. సుబ్రహ్మణ్యం, కావలి; వెంకటేశ్వర అండ్ కో, నెల్లూరు; M. S. రామా ఫార్మసీ, ఆత్మకూరు; అల్లూరుడ్రగ్ స్టోర్సు, అల్లూరు; షేకు మహబూబ్ హార్డ్వేర్, గూడూరు; లాల్. గోకుల్ దాస్, పదుగుపాడు; అపా అండ్ కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణా మెడికల్ స్టోర్సు, ఏలూరు; ఆశ్యాటియా మెడికల్ హాల్, కాకినాడ; ఎ. యస్. రావు అండ్ కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ద సుబ్బరాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలో విక్రయం.





# డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.



ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి
## పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్రవాతం, చప్పి, తిమ్మెర్లు మొదల్పు కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధములు మాత్రమే ఉపయోగించుడు.

యితరులు యిదేపేర్లు పెట్టుకొని మోసగించుచున్నారు గనుక ఫోటో ట్రేడ్ మార్కు గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారివీధి, నెల్లూరు.





సుప్రసిద్ధములగు మా 250 రకముల మందులును,
ఔషధములును, మా ...లు మా గ్రంథము
లను, "నర్సు" యనెడి మా మాసపత్రికయు
పత్రీగ్రామములందలియు, మా స్థలములందు దొర
కును.—
కుర్తి. శ్రీ రామ ఆయుర్వేదశాల
విజయవాడ (శ్రీ) రాజమండ్రి



నమ్మకమయిన నగల వర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
నమ్మకమగు బంగారు, వెండి
నగల వర్తకులు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును








వైద్య విద్వాన్
డాక్టరు. జె. రామయ్యశాస్త్రిగారి
లివర్ అండ్ స్ప్లీన్ స్పెసిఫిక్
బిడ్డల బిళ్లలు, బల్లలు వ్యాధులను
గ్యారంటీగా నివారించును
— వెలస్వల్పము సుమధికము —
నెలమందు రు 5—0—0 లు మాత్రమే
డాక్టరు,
జె. రామయ్య అండ్ సన్స్
బ్రోడుంరాజువారివీధి, నెల్లూరు.



డాక్టర్ సి. ఎ. కె. చార్య



పల్లు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.

ఆంధ్రదేశమందు నాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు 1-0-0
టవున్లో ఇంటికివచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.



ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక పచ్చ కాక) అను వ్యాధి నుండి బాగుపడుటలకు మాచే వ్రాయబడిన:

"సెగరోగము"

అను పుస్తకమును చదువుడు. పోస్టు కర్చులకై 0—0—9 పోస్టు టిక్కట్టు పంపినచో తక్షణమే మందరమును పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.



కుష్టు బొల్లి : వగైరా

కుష్టు, బొల్లి, దేహమచ్చలు, తెల్ల, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.

# హాలీవుడ్ తారలు

నిత్యమూ సౌందర్యాన్ని సౌష్టవాన్ని

ఆరాధిస్తారు — పూజిస్తారు

తార

కావాలంటే కోటి నీకూ వుంది. కాని నీ ఋతు సంబంధమైన రుగ్మతలు నీకు నిత్యాటంకాలై నీ సౌందర్యాన్ని, సౌష్టవాన్ని క్షీణింపజేస్తున్నాయి. లోధ్ర నీ యీ ఋతు సంబంధమైన రుగ్మతలను పోగొట్టి సౌందర్యాన్ని సౌష్టవాన్ని నీకు లభింపజేయగలదు. ఇది పొందిన నీవు తారల్లో తారవు కాగలవు.

సౌందర్యానికి - సౌష్టవానికి

లోధ్ర

అన్ని షాపులలోను దొరకును

కేసరికుటీరం :: రాయపేట :: మదరాసు







**SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0**





జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విడ్జర్లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను ఆ రేకే వేలు యీ మాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co ,**

*Direct Importers* POST BOX No. 68 MADRAS,

# మొదటి బహుమానం మీదే!

పోటీ పందెములో పాల్గొనేవారు వేలకొలదిగా ఆర్జించవచ్చు

ఈనాడు తెలుగుపత్రికలలో వెలువడే పోటీ పందెములలో సునాయాసంగా గెలుపొందడానికి మీకు అవకాశంవుంది.

## శబ్దార్థ చంద్రిక

మీదగ్గరవుంటే ఎటువంటి పజిలుసైనా అతి సునాయాసంగా నిముషాలమీద పూర్తి చేసి పార వేసి బహుమతులు పొందవచ్చు. ఇప్పటికి అప్పుడే యెందరో 888 పేజీల శబ్దార్థ చంద్రిక తెప్పించుకొని లాభంపొందారు. శబ్దార్థచంద్రిక పదకోశము వెల రు. 4-0-0 లు మాత్రమే. వి. పి. చార్జి వేరు. కావలసినవారు రు 2-0-0 లు అడ్వాన్సుగా పంపుకొని వ్రాయండి.

ఆంధ్రా బుక్ సర్వీస్, కృష్ణా సెరీ. 31, ఎర్రబాలుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

నకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అమృతాంజనము




## తామర మందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

**10000** మందికి పైగా- మహారాజులు, జమీందార్లు, గొప్ప గొప్ప ఆంగ్ల డాక్టర్లు విదేశీయులు, విద్యార్థులు వుపయోగించి, మెచ్చుకొని బంగారుపతకాలు యోగ్యతాపత్రాలుయిచ్చారు. హిందూదేశమంతటను విదేశంలందును 20 సంవత్సరాలనుంచి అఖండ ప్రచారంలోవున్న అసలైన (మావీర్యబంద్)వాడండి.

నకలు మందులుచూసి మోసపోకుడు.

ఒకే మాత్రతో ఒక గంటలో మహత్తర గుణంనీయగలదు. పరీక్షించండి.

# వీర్యబంద్ (రిజిస్టర్డ్)

ఒకేమాత్ర అరగంటలో విలువఅయిన వీర్యాన్ని వజ్రంవలె గట్టిపరచి జీవితోత్సాహాన్ని యిస్తుంది. స్త్రీ వశీకరాన్ని కల్గిస్తుంది. మంచి ముఖవర్చస్సునిస్తుంది. నపుంసకత్వాన్ని పోగొట్టి యౌవనాన్నియిస్తుంది. పుత్రసంతానమిస్తుంది. శుక్లనష్టాన్ని పోగొట్టి బలమగు దేహాన్ని యింద్రియపటుత్వాన్ని నరాలశక్తిని యిస్తుంది. పెద్ద సీసా 40 రోజులకు 3-8-0. సీసా మాత్రలు 20 రోజులకు 2-0-0 లు అరసీసా 1-4-0 విపిచార్జి వేరు. కేటలాగుఉచితం.

సలహానిచ్చు డాక్టర్. డి. అప్పారావు, యల్. ఐ. ఎమ్. (వైటాలిటీ స్పెషలిస్టు)

మద్రాసు పార్కు ఫైర్‌లో మా కంపెనీని దర్శించండి.

అమృత రత్నాకరం ఫార్మసీ, 53, గోవిందప్పనాయకన్‌వీధి. మద్రాసు.




Printer, Publisher, and Editor: ... V. Ramanayudu, Zamin Ryot Power Press, 168 Danduvari St. Nellore,